# ప్రజాజ్యోతి

## కరీంనగర్

### రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

శుక్రవారం 28 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:13




## కృష్ణ నాయక్ తండాలో తీజ్ పండగ...

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని కృష్ణ నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం రోజున తీజ్ పండుగను సాంప్రదాయ దుస్తులతో కోలాటాలాడుతూ నృత్యాలు చేస్తూ తండావాసులు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో తండావాసులు పెద్దమనుషులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ మండలం మల్లిపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్, పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## – బిజెపి నాయకులపై రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఫైర్..

**వేములవాడ,ఆగస్టు,27:ప్రజాజ్యోతి.**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.. ఒకవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ అభివృద్ధి పనులు చేస్తుంటే.. బిజెపి నాయకులు ఉనికి కోసం ఆరోపణలు చేస్తున్నారు..స్మార్ట్ రేషన్ కార్డుల విషయంలో బీజేపీ రాజకీయ విమర్శలు చేయడం కంటే పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను గుర్తించాలి..

మిగతా 2 లో




# ఉద్యోగుల మహాధర్నా విజయవంతం...

**సిరిసిల్ల టౌన్ ఆగస్ట్ 27, (ప్రజాజ్యోతి)**

సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యలయ గేట్ ఆవరణలో జరిగిన మహాధర్నా కు గురువారం పెద్ద ఎత్తున గెజిటెడ్, నాన్ గెజిటెడ్, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్స్ తదితర సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కమిటీ చైర్మన్ శ్రీ మారం జగదీష్, కన్వీనర్ శ్రీ ఏలూరి శ్రీనివాస్ ల ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగున్న మహాధర్నాలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యోగుల జాక్ నాయకులు, జిల్లా చైర్మన్ శ్రీ ఎలుసాని ప్రవీణ్ కుమార్, జిల్లా కన్వీనర్ సయ్యద్ జబీ ఆధ్వర్యంలో సిరిసిల్ల కలెక్టర్ కార్యలయ గేట్ ఆవరణలో పెద్ద ఎత్తున గెజిటెడ్, నాన్ గెజిటెడ్, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్స్ తదితర సంఘాల నాయకులు మహాధర్నా చేయడం జరిగిందన్నారు.

# రాఖీపండుగతో వేములవా డలో అక్కచెల్లెళ్ల సందడి



**వేములవాడ, ఆగస్ట్,27:ప్రజాజ్యోతి.**

రేపు శుక్రవారం రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో ముందస్తు పండుగ వాతావరణం నెలకొంది.

మిగతా 2 లో

# ఓటర్ కార్డుల ఒక్కటే రెండు ఉంటే నేరం

- తహసిల్దార్ రాపల్లి రాముడు.

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)**

ఎన్నికల కార్డు ఒకటి కన్నా మించి ఉంటే. చట్ట రీత్య నేరమని తహసిల్దార్ రాపల్లి రాముడు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామంలో గురువారం. ఏర్పాటు చేసిన గ్రామసభ లో వచ్చిన రేషన్ కార్డు జాబిత ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజయ్య .సింగిల్ విండో మాజీ చైర్మన్ పురుషోత్తం. కుంభం రాజు. తదితరులు ఉన్నారు.



# ద్విచక్ర వాహనం చోరీ ?

**ఎండపల్లి:, ఆగస్టు 27, ప్రజా జ్యోతి**

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. ప్రభుత్వ వసతి గృహ సంక్షేమ అధికారి మహమ్మద్ అప్సర్‌కు చెందిన హోండా షైన్ (టీఎస్ 02 ఈకే 2566) వాహనం అపహరణకు గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధితుడి వివరాల ప్రకారం..ఈ నెల 26న తహసీల్దార్ కార్యాలయం పైభాగంలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో రోజువారీగా విధులు నిర్వహించేందుకు వెళ్లారు. తన ద్విచక్ర వాహనాన్ని కార్యాలయం కింద ఉన్న పార్కింగ్ ప్రదేశంలో నిలిపి వేశారు. వసతి గృహంలో పని ముగించుకుని తిరిగి వచ్చి చూడగా వాహనం కనిపించలేదు. దీంతో వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

# రాఖీపండుగతో వేములవాడలో అక్కచెల్లెళ్ల సందడి

మొదటిపేజీ తరువాయి

సోదరభావానికి, ఆప్యాయతకు నిదర్శనంగా నిలిచే ఈ పవిత్రమైన రాఖీ పూర్ణిమ వేడుకల కోసం వేములవాడ వీధులన్నీ రంగురంగుల రాఖీల కాంతులతో కలకలలాడుతున్నాయి. ఏడాదంతా ఎంతో ఆశగా ఎదురుచూసే ఈ పండుగ సందర్భంగా తమ అన్నదమ్ముల మణికట్టుపై కట్టేందుకు అక్కచెల్లెళ్లు ఉత్సాహంగా కొనుగోళ్లు సాగిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు మార్కెట్ వీధుల్లో వెలిసిన రాఖీల ప్రత్యేక దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. ఉదయం నుంచే మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి తమ సోదరుల కోసం ప్రత్యేకమైన రాఖీలను ఎంచుకుంటూ సందడి చేస్తున్నారు. చిన్నపిల్లలను ఆకట్టుకునే కార్టూన్ బొమ్మల రాఖీల నుండి సాంప్రదాయ శైలిలో ఉండే రకరకాల డిజైనర్ రాఖీల వరకు మార్కెట్‌లో విరివిగా లభిస్తుండటంతో అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. కేవలం రాఖీలే కాకుండా తమ సోదరులకు తీపి తినిపించేందుకు మిఠాయిలు, బహుమతుల కొనుగోళ్లతో వేములవాడ వ్యాపార సముదాయాలు రద్దీగా మారాయి. పండుగ కొనుగోళ్ల హడావుడితో వేములవాడ ప్రధాన రహదారులన్నీ ఆధ్యాత్మిక, పండుగ శోభను సంతరించుకున్నాయి.



# వేములవాడ రూరల్ మండలం మల్లిపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్, పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

మొదటిపేజీ తరువాయి

గత పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు..
గత 10 సంవత్సరాలలో రేషన్ కార్డ్ ఇవ్వకుండా బిజెపి ఎందుకు ప్రశ్నించలేదు..
బీజేపీ బిఆర్ఎస్ రెండూ ఒకే కొవకు చెందిన పార్టీలు..
తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం..
బిజెపి పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు పంపిణీ చేయడం లేదు..
స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తే బిజెపి వారు కోడి గుడ్డు మీద పీకినట్లు రాజకీయం చేస్తున్నారు..
పన్నుల రూపంలో తెలంగాణ నుండి వెళ్తున్న నిధులకు అనుగుణంగా బీజేపీ వారు నిధులు ఇస్తున్నారా..
దేశంలో అన్ని రాష్ట్రాల నుండి పన్నుల రూపంలో నిధులు వెళుతున్నాయి..
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆయా రాష్ట్రాల ముఖ్య మంత్రి ఫోటోలు పెడుతున్నారా..
మొట్టమొదటగా బిజెపి పాలిత రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేయాలి...
దేశంలో నిత్యవసరాలు ధరలు పెరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుంది..
చెక్కర ధర పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం కారణాం కాదా..
యూరియా యాప్ బుకింగ్ ను నిన్నటి నుండి కేంద్ర ప్రభుత్వం తీసుకుంది..

**దీనిపై బీజేపీ వాళ్లు సమాధానం చెప్పాలి..**

బిజెపి వాళ్లు ప్రతి దాన్ని రాజకీయం చేయడం మానుకోవాలి..
కాంగ్రెస్ పార్టీ వారు బిజెపి బిఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాలును తిప్పి కొట్టాలి..




# ఉద్యోగుల మహాధర్నా విజయవంతం...

మొదటిపేజీ తరువాయి

పభుత్వం ముఖ్యమైన 5 హామీల డిమాండ్లు నూతన పీఆర్సీ, పాత పెన్షన్ పునరుద్ధరణ, బకాయి ఉన్న ఆరు డిఏలు వెంటనే విడుదల చేయాలి, పెండింగ్ బిల్లులు చెల్లించాలి, హెల్త్ కార్డుల జారీ చేయాలని కోరారు. ఇవన్నీ ప్రభుత్వం గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇవి, కొత్త కోరికలు మేము కోరుకోవడం లేదని తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే సెప్టెంబర్ 10 నాడు ఛలో హైదరాబాద్ కార్యక్రమం ద్వారా పోరాటాలు ప్రారంభిస్తామని తెలిపారు. పెండింగ్ బిల్లులు 10 వేల వరకు పెరిగిపోయాయి, రిటైర్ అయిన వారి కష్టాలు వర్ణనతీతం, ఆరు డి.ఏలు పెండింగ్ లో ఉండడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరుగలేదని, జూన్ 2 నాటికీ ఆరోగ్య కార్డులు జారీ చేస్తామని నేటికీ నెరవేర్చలేదని ఇలా ఎన్నో అంశాలు, ఎన్నో సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతున్నాయని ఆవేదన చెందుతూ ముఖ్యమంత్రి పరిష్కరించకుంటే పోరాటాలు తప్పవని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాక్ నాయకులు గాజుల సుదర్శన్, టీఎన్జీవో బొల్గం సాగర్, టీజీఓ మెట్ట శ్రీకాంత్, మొహమ్మద్ రియాజ్, టీఎన్జివో జీ.శ్రీనివాస్ రావ్, పీఆర్టీయు రాంనాథ్ రెడ్డి, టిపిటీఎఫ్ మధుసూదన్ రావ్, యుటిఎఫ్ సదానంద, ఎస్టియు సుధాకర్ రెడ్డి, డిటిఎఫ్ బాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి అధికారుల సంఘం హరికిషన్, నయిమోద్దీన్, లాల శ్రీనివాస్, మోతీలాల్ హెడ్ మాస్టర్ సంఘం పురుషోత్తం రిటైర్డ్ సంఘం క్రిష్ణప్రసాద్, కొమ్ము రమేష్, సాయికిరణ్, విశ్వాన్ ఇంజనీర్ సంఘం, రామస్వామి, సురేష్, ప్రవీణ్, అనిల్ పంచాయతీ సెక్రటరీ సంఘం మహేందర్ రావ్, బి.శ్రీనివాస్, శివసాయి వేములవాడ దేవస్థాన సంఘం ఆర్.శేఖర్ లెక్చరర్ సంఘం, లక్ష్మణ్ తదితర సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ సర్జరీలో అత్యాధునిక సేవలు..

## – సోమాజిగూడ యశోదలో 'సెంటర్ ఫర్ ఎక్సలెన్స్' ప్రారంభం

## – ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శశికాంత్ మద్దు

**కరీంనగర్ టౌన్ ఆగస్టు 27(ప్రజా జ్యోతి)**




ప్లాస్టిక్, రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీలో అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా సోమాజిగూడ యశోద హాస్పిటల్స్‌లో ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శశికాంత్ మద్దు ఆధ్వర్యంలో 'సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ప్లాస్టిక్ సర్జరీ' ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కరీంనగర్ యశోద హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శశికాంత్ మద్దు మాట్లాడుతు.ప్లాస్టిక్ సర్జరీ అనేది కేవలం రూపాన్ని మార్చే చికిత్స మాత్రమే కాదని, శరీర అవయవాల పనితీరును మెరుగుపరచడంతో పాటు ఆత్మవిశ్వాసం, జీవన ప్రమాణాలను పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషిస్తుందని డాక్టర్ శశికాంత్ మద్దు తెలిపారు. పుట్టుకతో వచ్చే వైకల్యాలు, కాలిన గాయాల కారణంగా ఏర్పడే సమస్యలు, ఇతర క్లిష్టమైన పరిస్థితుల్లో పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.కొత్తగా ఏర్పాటు చేసిన సెంటర్‌లో రైనోప్లాస్టీ, లైపోసక్షన్‌తో పాటు క్లిష్టమైన పీడియాట్రిక్ రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. శరీర ఆకృతిని మెరుగుపరిచే బాడీ కాంటౌరింగ్ సేవల్లో భాగంగా హై-డెఫినిషన్ లైపోసక్షన్ వంటి అధునాతన విధానాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. పొట్ట, తొడలు, చేతులు, వీపు, డబుల్ చిన్ వంటి ప్రాంతాల్లో అవసరానికి అనుగుణంగా చికిత్స అందించడంతో పాటు ఫ్యాట్ ట్రాన్స్‌ఫర్ విధానాలను కూడా నిర్వహిస్తున్నట్లు వివరించారు.పిల్లలకు సంబంధించిన పునర్నిర్మాణ శస్త్రచికిత్సల్లోనూ సెంటర్ ప్రత్యేక సేవలను అందించనుందని డాక్టర్ శశికాంత్ మద్దు తెలిపారు. చీలిక పెదవి, అంగిలి, మైక్రోటియా వంటి చెవి లోపాలు, క్రానియోఫేషియల్ అసాధారణతలు, పుట్టుకతో వచ్చే చేతి లోపాలు, కాలిన గాయాల అనంతరం ఏర్పడే వైకల్యాలు, వాస్కులర్ మాల్‌ఫర్మేషన్స్ వంటి సమస్యలకు ప్రత్యేక చికిత్స అందించనున్నట్లు పేర్కొన్నారు.యశోద హాస్పిటల్స్‌లోని మల్టీడిసిప్లినరీ వైద్య బృందాలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, 3డి ఫోటోగ్రఫీ, ఇమేజింగ్ సిస్టమ్స్, క్రిటికల్ కేర్ మౌలిక సదుపాయాలను వినియోగించుకుని సమగ్రమైన, ఆధారాధారిత వైద్య సంరక్షణ అందించనున్నట్లు తెలిపారు.హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల ప్రజలకు కూడా అత్యాధునిక ప్లాస్టిక్, రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ సేవలను మరింత చేరువ చేయడమే సెంటర్ ప్రధాన ఉద్దేశమని డాక్టర్ శశికాంత్ మద్దు వెల్లడించారు.

# ఆయిల్‌పామ్‌లో అధిక దిగుబడులకు వీవిల్స్ పరాగసంపర్కమే కీలకం

## - రైతులు వీవిల్స్ ఉనికిని క్రమం తప్పకుండా పరిశీలించాలి

## - జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 27 ప్రజా జ్యోతి:**



ఆయిల్‌పామ్ సాగులో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించడంతో పాటు సమర్థవంతమైన పరాగసంపర్కం జరిగేలా చూడటం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ పంటలో వీవిల్స్ ద్వారా జరిగే సహజ పరాగసంపర్కం ఫ్రూట్‌సెట్ పెరుగుదలకు కీలకమని పేర్కొన్నారు.ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో నిర్వహించిన ఆయిల్‌పామ్ పరాగసంపర్క వీవిల్స్ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్‌లో సహజ పరాగసంపర్కం ప్రధానంగా వీవిల్స్ ద్వారా సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. గాలి ద్వారా జరిగే పరాగసంపర్కం పరిమితంగా ఉంటుందని, వీవిల్స్ పుష్పాల మధ్య పరాగాన్ని తీసుకెళ్లడం ద్వారా మెరుగైన పరాగసంపర్కం జరిగి పండ్ల గెలల్లో ఫ్రూట్‌సెట్ పెరుగుతుందని వివరించారు.రైతులు తమ తోటల్లో వీవిల్స్ సంఖ్య, వాటి కార్యకలాపాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. పరాగసంపర్కం సక్రమంగా జరగకపోవడం, పండ్ల గెలల్లో కాయల సంఖ్య తగ్గడం వంటి లక్షణాలను గుర్తిస్తే వెంటనే ఉద్యానశాఖ అధికారులను సంప్రదించి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఆయిల్‌పామ్‌లో అధిక దిగుబడులు సాధించేందుకు సమతుల్య ఎరువుల యాజమాన్యం, తగిన నీటి సరఫరా, డ్రిప్ సేద్యం, కలుపు నివారణ, పుష్పించే దశలో సరైన యాజమాన్య పద్ధతులు, పురుగుతెగుళ్ల పర్యవేక్షణతో పాటు సమర్థవంతమైన పరాగసంపర్కం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో రైతులు ఆయిల్‌పామ్ తోటలను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహిస్తూ మెరుగైన దిగుబడులు సాధిస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులోనూ రైతులకు ఉద్యానశాఖ తరపున అవసరమైన సాంకేతిక సూచనలు, అవగాహన కార్యక్రమాలు అందిస్తామని తెలిపారు. రైతులు తోటల్లో వీవిల్స్ లభ్యత, పరాగసంపర్క పరిస్థితి, పుష్పాలు, ఫ్రూట్‌సెట్‌ను నిరంతరం పరిశీలిస్తూ తగిన యాజమాన్య చర్యలు చేపట్టాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**తిమ్మాపూర్ ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం రక్షా బంధన్ ముందస్తు వేడుకలను నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ రావు తెలిపారు. విద్యార్థి విద్యార్థునుల్లో ఒకరికొకరు రక్ష అనే భావాన్ని విస్తృత పర్చాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.మొక్కలను కూడా సంరక్షించే బాధ్యతకూడా పెరిగేలా మొక్కలకు కూడా రాఖీలను కట్టించినట్లు,రాఖీ లను సమకూర్చిన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ బృందం,సిబ్బంది, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**చొప్పదండి, ఆగస్టు 27( ప్రజాజ్యోతి):**

చొప్పదండి లోని రామకృష్ణ సేవాసమితి నిర్వహిస్తున్న నిరుపేదల అంత్యక్రియలకు ఆర్థిక సహాయంలో భాగంగా స్థానికుడు మునిగంటి శ్రీనివాస్ (40) అనారోగ్యంతో మృతి చెందగా తన కుటుంబానికి రు.5000 ఆర్థిక సహాయం అందించారు. మృతునికి తల్లి, భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం కొరకు రామకృష్ణ సేవాసమితిని సంప్రదించగా సమితి సభ్యుడు సిరిపురం తిరుపతి స్పందించి రామకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు కొక్కుల కనకయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నిజనాపురం చందు సమక్షంలో ఈ సాయం అందించారు. మునిగంటి శ్రీనివాస్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి మనోధైర్యాన్ని ఈశ్వరుడు ప్రసాదించాలని కోరారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు దాత సిరిపురం తిరుపతి కి కృతజ్ఞతలు తెలిపారు.



# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ వేగవంతం చేయాలి

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి )**

నగరపాలక సంస్థ పరిధిలో అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులు, ఎమ్మార్వోలతో నిర్వహించిన సమీక్షలో స్మార్ట్ రేషన్ కార్డులు, చేయూత పెన్షన్లు, ఎస్ఐఆర్ ప్రక్రియపై చర్చించారు. కళాభారతి ఆవరణలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ నోటీసు విచారణ కౌంటర్లను పరిశీలించిన కమిషనర్.. మొత్తం 20 కౌంటర్లు, ప్రత్యేక హెల్ప్‌డెస్క్, మెడికల్ కౌంటర్, ఆన్‌లైన్ ప్రక్రియకు కంప్యూటర్లు, తాగునీరు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ నోటీసులు అందిన ఓటర్లు నోటీసుతో పాటు ధ్రువీకరణ పత్రాలతో నిర్ణయించిన తేదీల్లో కౌంటర్లను సంప్రదించి విచారణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కౌంటర్లు సెప్టెంబర్ 22 వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే చేయూత పెన్షన్ల నూతన దరఖాస్తులను ఆగస్టు 31 వరకు స్వీకరిస్తామని, పెన్షన్ల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆయాజ్, డిప్యూటీ కమిషనర్లు ఖాదర్ మొహియుద్దీన్, వేణు మాధవ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వాణినికేతన్ హైస్కూల్ లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



**ఇల్లంతకుంట ఆగస్టు 27(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హైస్కూల్‌లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం రోజు పాఠశాల ఆవరణలో విద్యార్థినిలు ఉపాధ్యాయులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినీలు ప్యాక్స్ చైర్మన్ వెంకట రమణారెడ్డి, తహసీల్దార్ రాచకట్ల సురేష్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మామిడి రాజుతో పాటు పాలకవర్గ సభ్యులకు రాఖీలు కట్టారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఉపేంద్రచారి, పోలీసు సిబ్బందికి, ముస్కాన్‌పేట సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డికి రాఖీలు కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి, సహకార బ్యాంకు, తెలంగాణ గ్రామీణ బ్యాంకుల్లోని అధికారులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ ప్రాధాన్యతను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాఖీ పండుగ



అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. రాఖీలు కట్టడం వెనుక ఉన్న ఆత్మీయత, సోదరభావం, పరస్పర రక్షణ వంటి విలువలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తూముకుంట శ్రీనిధితో పాటు ఉపాధ్యాయినీలు రేణుక, సుమంగళి, శోభ, కళ్యాణి, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, రేణుక జలజ శ్రీనివాస్ రాజు సంతోష్ రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి )**



నగరంలోని పద్మనగర్‌లో గల పారమిత హెరిటేజ్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేలా ఎకో ఫ్రెండ్లీ రాఖీల తయారీ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల దారాలు, పూసలు, ఇతర అలంకరణ సామగ్రితో ఆకర్షణీయమైన రాఖీలను రూపొందించి తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం విద్యార్థులు నృత్యాలు, పాటలతో అలరించారు. వివిధ తరగతులకు చెందిన విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి, మిఠాయిలు పంచుకుని రక్షాబంధన్ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల మధ్య సోదరభావం, ఆత్మీయతను పెంపొందించేలా సాగింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాదరావు మాట్లాడుతూ.. ప్రేమ, కరుణ, ఐక్యత వంటి విలువలను చాటిచెప్పే పండుగ రక్షాబంధన్ అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పాఠశాల వాతావరణంలో ఆనందం, ఉత్సాహం పెరగడంతో పాటు విద్యార్థుల్లో సాంస్కృతిక, సృజనాత్మక అవగాహన పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు,



విద్యార్థులు పాల్గొన్నారు.

# భగవంతరావు నగర్ లో 'సర్'పై వార్డ్ సభ

## - ముఖ్యఅతిథిలుగాహాజరైన 25వార్డ్ కౌన్సిలర్,అన్నారం. శ్రీనివాస్,26వార్డ్,కౌన్సిలర్,మామిండ్ల.అమర్ష,27వార్డ్ కౌ న్సిలర్,రేగుల.రేణుక

**వేములవాడ,ఆగస్ట్,27:ప్రజాజ్యోతి.**





వేములవాడ పట్టణంలోని భగవంతరావు యాదవ సంఘములో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సర్" (SIR)ప్రోగ్రాం పై గురువారం వార్డ్ సభ లో అవ గాహనకార్యక్రమంనిర్వహించారు. ఈకార్యక్రమానికి వేములవాడ 25,26,27, వార్డ్, కౌన్సిలర్లు, ముఖ్య అతిథిలుగా హాజరైయ్యారు. కౌన్సిలర్, అన్నారం. శ్రీనివాస్, మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కపౌరునికి ఓటుహక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హ క్కు కల్పించడమే ప్రభుత్వ ప్ర ధానలక్ష్యమనిపేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సహ కరంతో నిర్వహిస్తున్న ఈ"సర్" కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఓటర్లజాబితాలో తమ పేర్లు సరైన వివరాలతో ఉన్నాయో లేదో ప్రతీఒక్కరూ సరిచూసు కోవాలని ఆయన సూచించారు. 18 ఏళ్లునిండిన యువతీ యువకులు, ఇప్పటి వరకు ఓటు హక్కులేని కొత్తవారు ఈఅవకాశాన్ని ఉపయోగించుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరుకార్డుల్లో ఉన్నతప్పులసవరణలు, చిరునామాల మార్పులకోసందరఖాస్తుచేసుకోవచ్చునితెలిపారువార్డ్ లో బూత్,లెవెల్ ఆఫీసర్లకు (బిఎల్ఓ) ప్రజలు సం పూర్ణంగా సహకరించి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందించిరీ -వెరిఫికేషన్ ప్రక్రియను విజ యవంతం చేయాలని విజ్ఞప్తి చే శారు. అర్హులైన ఏఒక్కరూ ఓటుహక్కు కోల్పోకుండా చూసేందుకే ఈప్రత్యేకడ్రైవ్, చేపడుతున్నమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్, జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ఆఫీసర్లు, బాలకృష్ణ, కావ్య, స్థానిక, బి.ఎల్.ఓ.లు, భైరనేని.పద్మ,విజయలక్ష్మి,వార్డ్ నాయకులు ప్రజలు పె ద్దసంఖ్యలోపాల్గొన్నారు.

## గంభీరావుపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి స్థలం కేటాయించాలి

### - మండల యువజన గౌడ సంఘ అధ్యక్షులు నరేష్ గౌడ్

**గంభీరావుపేట ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)**

గంభీరావుపేట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి స్థలాన్ని కేటాయించాలని గురువారం గౌడ సంఘం యువజన మండలాధ్యక్షులు గొల్లపల్లి నరేష్ గౌడ్ తో పాటు కార్యవర్గ సభ్యులు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ మరియు పాలకవర్గానికి స్థలం కేటాయించాలని యువజన గౌడ సంఘ సభ్యులు వినతి పత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో యువజన గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## బొప్పాపూర్ పాలకవర్గం నిరుపేద కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలో ని రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి బొప్పాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గము గ్రామపంచాయతీలో పని చేస్తున్న గడ్డం మంజుల కుమార్తె వివాహానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పాలకవర్గము అందజేసింది ఈ సందర్భంగా సర్పంచి ఇల్లందుల గీతాంజలి సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి తమ వంతు సహకారం అందించడం బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. గడ్డం మంజుల కుటుంబాన్ని ఆర్థికంగా అండగా నిలిచినందుకు గ్రామపంచాయతీ పాలకవర్గానికి ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి పాలకవర్గ సభ్యులు గ్రామ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అల్మాస్పూర్ పాఠశాల విద్యార్థులకు డ్రెస్సుల వితరణ.....

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 27 (ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డిపేట మండలంలోని జెడ్ పి ఎస్ ఎస్ అల్మాస్పూర్ పాఠశాల విద్యార్థులకు శ్రీ పూదరి వెంకట్రాజ్యం ప్రముఖ పారిశ్రామికవేత్త 120 డ్రస్సులను అందజేశారు. పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచి శ్రీ నాగేల్లి వెంకటరెడ్డి ఉప సర్పంచ్ అనిల్ కుమార్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి పందిళ్ళ శిరీష వార్డ్ మెంబర్ నేరెళ్ల లత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ విద్యార్థులు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పూజారి కుమారస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులను అందజేశారు .యూనిఫామ్ ను శ్రీ పూజారి వెంకటరాజ్యం అందజేసినందుకు మా పాఠశాల విద్యార్థులకు చేసిన సహాయానికి గ్రామ సర్పంచి వెంకటరెడ్డి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాశం వెంకట్రామరెడ్డి మైదంశెట్టి మల్లికార్జున్ కదారి మల్లారెడ్డి సంపూర్ణ భవాని పాశం భాస్కర్ మరియు ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## మల్లారెడ్డిపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు

**గంభీరావుపేటఆగస్టు 27 (ప్రజా జ్యోతి)**



గంభీరావుపేట మండలం మల్ల రెడ్డి పేట ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చేకోటి మహేష్ పాల్గొని రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని, అన్నాచెల్లెళ్ల అనుబంధం, ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీకగా మన గ్రామంలోని హైస్కూల్ మరియు ప్రైమరీ పాఠశాలల విద్యార్థులతో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది అని,విద్యార్థుల్లో సోదరసోదరీమణుల బంధం యొక్క గొప్పతనాన్ని, ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించేలా ఈ కార్యక్రమం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈ వేడుకల్లో పాల్గొన్న పాలకవర్గం, మరియు విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 27 ప్రజా జ్యోతి:**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గురువారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయినులు ఉపాధ్యాయులకు, కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రవీందర్‌లకు సోదరభావంతో రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు."నేను నీకు రక్ష.. నువ్వు నాకు రక్ష.. మనిద్దరం దేశానికి రక్ష" అనే నినాదంతో సోదరభావం, పరస్పర రక్షణ, ఐక్యతకు ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు శారద మాట్లాడుతూ రక్షాబంధన్ ఒక పవిత్రమైన రక్షణ బంధానికి ప్రతీక అని అన్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలను చాటిచెప్పే ఈ పండుగ ప్రతి ఒక్కరిలో సోదరభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పరం సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు శారద, ఆమని, రవళి, శ్రీవిద్య, సరస్వతి, లీనతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎలబోతారం గ్రామంలో అనుమతి లేని మద్యం విక్రయాలపై గ్రామపంచాయతీ కొరడా

## - అనుమతి లేని మద్యం దుకాణాలకు నోటీసులు

## - మద్యం మహమ్మారిపై గ్రామపంచాయతీ పోరాటం

- అక్రమ మద్యం విక్రయిస్తే రూ.10 వేల జరిమానా
- అక్రమ మద్యానికి స్వస్తి.. ఎలబోతారం పంచాయతీ కీలక తీర్మానం.



సైదాపూర్ మండలం ఎలబోతారం గ్రామంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న మద్యం దుకాణాలను తక్షణమే మూసివేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి ఈరోజు అనుమతి లేని మద్యం విక్రయిస్తున్న దుకాణదారులకు నోటీసులు జారీ చేయడం జరిగినది. ఎలబోతారం గ్రామంలో సుమారు 9 అనుమతి లేని మద్యం విక్రయ దుకాణలు కొనసాగుతున్నట్లు గ్రామపంచాయతీ దృష్టికి వచ్చింది. గ్రామంలో అధిక ధరతో మధ్యాని విక్రయిస్తూ దాదాపు క్వార్టర్ కు 40 నుంచి 50 రూపాయలు అదనంగా మద్యం వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే అనేక కుటుంబాలు మద్యానికి బానిస కావడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి బానిసై పెడదారి పడుతున్న పరిస్థితిపై గ్రామంలో ఆందోళన వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో గ్రామంలో అనుమతి లేని మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు గ్రామ సర్పంచ్ నమ్మిండ్ల రవీందర్ , ఉపసర్పంచ్ బావు సురేష్ తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎవరూ అనుమతి లేకుండా మద్యం విక్రయించరాదని, అనుమతి లేని మద్యం దుకాణాల్లో ఎవరూ మద్యం సేవించరాదని తీర్మానించింది.చాటుమాటుగా మద్యం విక్రయించినట్లు గుర్తించినట్లయితే రూ.10,000 జరిమానాతో పాటు పంచాయతీరాజ్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తీర్మానంలో పేర్కొన్నారు. అలాగే అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిని పట్టించేందుకు సహకరించిన వారికి రూ.1,000 నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు.గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ముందడుగు వేసిన సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గానికి మరియు గ్రామ అభివృద్ధికి నిత్యం పాటుపడే వ్యక్తి కార్యదర్శి మహంకాళి హరీష్ గారికి గ్రామంలోని మహిళలు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.అనుమతి లేని మద్యం విక్రయాలకు స్వస్తి పలికి, యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచి గ్రామంలో ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ నమిండ్ల రవీందర్, ఉప సర్పంచ్ బావు సురేష్ తోపాటు గ్రామపంచాయతీ పాలకవర్గం కోరింది.

# ఓటర్ల జాబితాలో పేరు రాని వారికి నేటి నుంచి అవకాశం

## మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- వార్డు సభల్లో 'సర్-2026' అవగాహన.. సెప్టెంబర్ 17 వరకు దరఖాస్తుల స్వీకరణ
- అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం: వేములవాడలో పలు వార్డు సభలు
- కొత్త ఓటర్లు 'ఫారం-6'తో దరఖాస్తు చేసుకోవాలి: పుల్కం రాజు పిలుపు
- ఓటర్ల జాబితా సవరణలకు బిఎల్ఓలకు సహకరించాలి: మున్సిపల్ చైర్మన్

**వేములవాడ,ఆగస్ట్,27 :ప్రజాజ్యోతి.**



వేములవాడ పట్టణ పరిధిలోని 15వ వార్డు బాల్ నగర్ ప్రైమరీ స్కూల్‌తో పాటు పలు వార్డుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సర్-2026" ప్రోగ్రాంపై గురువారం నిర్వహించిన వార్డు సభల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సర్ ప్రోగ్రాంలో భాగంగా ఓటర్ల జాబితాలో పేరు రాని వారితోపాటు మార్పులు, చేర్పులకు ఈ రోజు నుండి సెప్టెంబర్ వచ్చే నెల 17వ తేదీ వరకు అవకాశం ఉందని ఆయన ప్రత్యేకంగా వెల్లడించారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.గత నెలలో సేకరించిన సర్ ఫారాల వెరిఫికేషన్ పూర్తయినందున ప్రకటించిన కొత్త ఓటర్ల జాబితాను వార్డు సభల్లో చదివి వినిపిస్తున్నామని, ప్రతి ఒక్కరూ తమ పేరు ఉందో లేదో సరిచూసుకోవాలని సూచించారు. పేరు లేనివారు కొత్తగా నమోదు కోసం 'ఫారం-6', ఓటర్ల జాబితాలో ఏవైనా సవరణలు ఉంటే 'ఫారం-8', అనర్హుల పేర్ల తొలగింపునకు 'ఫారం-7' నింపి బిఎల్ఓలకు అందజేయవచ్చని తెలిపారు. అలాగే అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత కూడా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి 'ఫారం-6' ఉపయోగించుకోవాలన్నారు. వార్డుల్లోకి వచ్చే బూత్ లెవెల్ ఆఫీసర్లకు (బిఎల్ఓ) ప్రజలు సంపూర్ణంగా సహకరించి రీ-వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో బిఎల్ఓలు, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కాంట్రాక్ట్ పనులకు గ్రామపంచాయతీ ట్రాక్టర్...

## - ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని గ్రామస్తుల ఆరోపణ....

**కొనరావుపేట, ఆగస్టు.27(ప్రజాజ్యోతి)**

గ్రామ సర్పంచ్ కాంట్రాక్టు పట్టుకొని చేయిస్తున్న వ్యక్తిగత పనులకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను ఉపయోగించడం పట్ల గ్రామస్తులు తీవ్ర అసహనం చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామపంచాయతీ ఆవరణంలో ఉన్న నీటి బోరుకు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మంజూరైన బోరెవెల్ రీచార్జ్ పనులు చేయాల్సి ఉండగా సర్పంచ్ కమ్మరి స్వప్న నాగరాజు అట్టి కాంట్రాక్ట్ పనులను చేస్తున్నాడు.అందులో భాగంగానే నిమ్మపల్లి గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను ఉపయోగించి బోరెవెల్ రీచార్జ్ పనులు చేసేందుకు అవసరమైన ఇసుక బండ రాళ్లను తరలిస్తున్నాడు.ఇట్టి విషయాన్ని గ్రామప్రజలే గుర్తించడంతో గ్రామంలో చర్చనీయమైంది. గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను చెత్త సేకరణలో భాగంగా ఉపయోగించాల్సి ఉండగా దానికి కావలిసి డీజిల్ ను పంచాయతీ నిధుల నుండే కొనుగోలు చేస్తారు.కానీ సర్పంచ్ చేసే వ్యక్తిగతమైన కాంట్రాక్ట్ పనులకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను ఉపయోగించడం,ప్రజాధనాన్ని దుర్వినియోగపరచడమేనని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం ఉధృతం

## - ఉద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బొంకూర్ శంకర్

## - పెద్దపల్లిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల మహా ధర్నా విజయవంతం

## - ఉద్యమ గీతాలు, నృత్యాలతో మార్మోగిన ఐడీఓసీ ప్రాంగణం

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 27 ప్రజా జ్యోతి:**

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనుదారులు, కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పింఛనుదారులు, కార్మికుల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ గేట్ వద్ద నిర్వహించిన మహా ధర్నా విజయవంతమైంది. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనుదారులు, కార్మికులు తరలివచ్చి తమ ఐక్యతను చాటారు. ఉద్యోగుల నినాదాలు, జానపద కళాకారుల ఉద్యమ గీతాలు, నృత్య ప్రదర్శనలతో ధర్నా ప్రాంగణం మార్మోగింది.

### సమస్యలు పరిష్కరించాలి

ఈ సందర్భంగా ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం ఇకనైనా సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.వేతన సవరణ సంఘం సిఫార్సుల అమలు, పెండింగ్‌లో ఉన్న ఆరు కరువు భత్యాల విడుదల, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం, పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఆరోగ్య కార్డుల సమర్థవంతమైన అమలు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, ప్రభుత్వ ఉత్తర్వు 25 సవరణ, ప్రభుత్వ ఉత్తర్వు 190 అమలు వంటి ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఉద్యోగుల ఉద్యమం ఎవరికీ వ్యతిరేకం కాదని, తమ హక్కులు, న్యాయమైన డిమాండ్ల సాధన కోసమే పోరాటం చేస్తున్నామని శంకర్ స్పష్టం చేశారు. పెద్దపల్లిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనుదారుల వర్గాలు ప్రదర్శించిన ఐక్యత భవిష్యత్ ఉద్యమాలకు మరింత బలాన్నిస్తుందని అన్నారు.

### సెప్టెంబర్ 1న పింఛన్ విద్రోహ దినం

ఉద్యమ కార్యాచరణలో భాగంగా సెప్టెంబర్ 1న నిర్వహించనున్న పింఛన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న తదుపరి ఉద్యమ కార్యక్రమాలకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఐక్య కార్యాచరణ సమితి కన్వీనర్ తూము రవీందర్ మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యతే ఉద్యమానికి అతిపెద్ద బలమని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనుదారుల సంఘాలు ఒకే వేదికపైకి వచ్చి మహా ధర్నాను విజయవంతం చేయడం అభినందనీయమన్నారు.

### ఉద్యమ గీతాలతో హోరెత్తిన ప్రాంగణం

ధర్నా ప్రాంగణంలో జానపద కళాకారుల బృందాలు నిర్వహించిన ఉద్యమ గీతాలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే పాటలు, కళారూపాలు ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపాయి. కళాకారుల ప్రతి పాట ఉద్యోగుల ఐక్యత, హక్కుల సాధన, పోరాట స్ఫూర్తిని మరింత బలోపేతం చేసింది.





### సందీప్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు

తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి అయిరెడ్డి సందీప్‌రెడ్డి మహా ధర్నా విజయవంతానికి ప్రత్యేకంగా కృషి చేసి కార్యక్రమానికి వెన్నుముకగా నిలిచారు. వివిధ ఉద్యోగ సంఘాల సమన్వయంతో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు ధర్నాకు హాజరయ్యేలా కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, పింఛనుదారుల సంఘాల ప్రతినిధులు, అధికారుల సంఘాల బాధ్యులు, మండల అభివృద్ధి అధికారుల సంఘం ప్రతినిధులు, ఇంజినీరింగ్, ఖజానా, వైద్య, పంచాయతీ కార్యదర్శులు, పశువైద్య, వసతి గృహాల వార్డెన్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.“ఉద్యోగుల ఐక్యతే విజయానికి మార్గం”, “మా హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగుతుంది” అంటూ నినాదాలు చేస్తూ మహా ధర్నాను విజయవంతంగా ముగించారు.

---

# ఓటర్ల జాబితాపై అవగాహన..

# విద్యార్థులకు ఉచిత షూలు

**సుల్తానాబాద్: ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)**

8వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రజలకు అవగాహన కల్పించిన కౌన్సిలర్ చింతల రాజు



అధికారులు కొత్త ఓటర్ల నమోదు, పేర్లలో మార్పులు, మృతుల పేర్ల తొలగింపు, డబుల్ ఓట్ల తొలగింపు తదితర అంశాలను వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో ప్రభుత్వం అందించిన ఉచిత షూలను కౌన్సిలర్ చింతల రాజు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. చదువుతోపాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఎల్ఓ శ్రీలత, ఆర్‌పీలు రమ, ముంతాజ్, చిలుక రాజేశం, పనేటి నర్సయ్య, దామోదర్, ధర్మయ్య, బీమయ్య, శివ ఉపాధ్యాయులు వార్డ్ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తీజ్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**వేములవాడ,ఆగస్ట్,27:ప్రజాజ్యోతి.**

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గిరిజన మహిళలు, యువతులతో కలిసి సంప్రదాయ తీజ్ ఉత్సవాల్లో పాల్గొని వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## ముందస్తు రాఖీ పౌర్ణమి, మెహందీ వేడుకలు

**ధర్మారం, ఆగస్టు27(ప్రజా జ్యోతి):**

మండలంలోని నాయకంపల్లి తండా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం ముందస్తు రాఖీ పౌర్ణమి, మెహందీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ ఏదుల్ల దేవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా చిన్నారులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం చిన్నారుల చేతులకు మెహందీ వేయడంతో అంగన్వాడీ కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. రాఖీ పౌర్ణమి ప్రాముఖ్యత, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే ప్రేమాను రాగాలు,పరస్పర రక్షణకు ప్రతీకగా రాఖీ పండుగను జరుపుకునే విధానం గురించి అంగన్వాడీ టీచర్ దేవేంద్ర చిన్నారులకు వివరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.పండుగల ద్వారా చిన్నారుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, పరస్పరం ప్రేమ, ఆప్యాయత, సోదరభావం పెంపొందుతాయని ఆమె తెలిపారు.చిన్నారులు ఆనందోత్సాహాలతో పాల్గొనడంతో వేడుకలు సందడిగా సాగాయి. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథరెడ్డి, ఉపాధ్యాయురాలు శిల్ప, తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.



## 11వ డివిజన్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**కరీంనగర్ కార్పొరేషన్, ఆగస్టు 27(ప్రజాజ్యోతి)**

కరీంనగర్ నగరంలోని 11వ డివిజన్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు కట్ట రాంపూర్ న్యూ శ్రీనగర్ కాలనీ పార్కులో జరిగిన ఈ సభలో ఓటర్ల ముసాయిదా జాబితాలను ప్రజలకు చదివి వినిపించారు. జాబితాలో తొలగించిన ఓటర్లు, ఆచూకీ లేని వారు, వలస వెళ్లినవారు, డూప్లికేట్ ఓటర్ల వివరాలను అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సన్న మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలను ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని సూచించారు. పేరు లేదా ఇతర వివరాల్లో అభ్యంతరాలు, సవరణలు ఉంటే సంబంధిత నోటీసులతో పాటు అవసరమైన ధ్రువపత్రాలను నిర్ణీత గడువులోగా కళాభారతి వద్ద సమర్పించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ఎస్ఐఆర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

**స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**

అనంతరం డివిజన్‌లోని లబ్ధిదారులకు కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సన్న స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలనే ఉద్దేశంతో స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరూ తమకు అందిన స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ఓటర్ల జాబితా మరింత పారదర్శకంగా, తప్పుల్లేకుండా రూపొందించేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ అధికారులు, కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లు, పి ఏ సి ఎస్ సింగిల్ విండో చైర్మన్ .శ్రీకాంత్ రెడ్డి మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న బిజెపి మండలాధ్యక్షుడు - మిర్యాల్కర్ బాలాజీ

**కొనరావుపేట,ఆగస్టు.27(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం అజ్మీర తండా గ్రామంలో సర్పంచ్ జయరాం ఎస్టి మోర్చా అధ్యక్షులు వినోద్ ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, తీజ్ ఉత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు యువతులతో కలిసి సాంప్రదాయ తీజ్ ఉత్సవాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ మరియు జగదంబ దేవాలయంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, బీజేవైఎం నాయకులు చల్ల జితేందర్ రెడ్డి, కదర్ల వికాస్, మలవేణి ,విజయ్, గణేష్ రెడ్డి ,ప్రశాంత్ ,పాల్గొన్నారు.



# వీణవంక పోలీస్ స్టేషన్‌లో ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**వీణవంక, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)**





వీణవంక పోలీస్ స్టేషన్‌లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది పరస్పరం రాఖీలు కట్టుకుని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మహిళలు, బాలికలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రత, రక్షణకు వీణవంక పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సోదరభావంతో, సంతోషంగా రక్షాబంధన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేట ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రామ్మోహన్ కు ఘన సన్మానం

**కోనరావుపేట,ఆగస్టు.27(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రామ్మోహన్ ను కొలనూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. గురువారం పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకులు ఆయనకు శాలువా కప్పి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరిస్తామని, ప్రజలకు అందుబాటులో ఉండి




సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై రామ్మోహన్ మాట్లాడుతూ... కోనరావుపేట మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్య ఉన్నా పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు చందు, సీనియర్ నాయకులు వీరబోయిన తిరుపతి యాదవ్, యాదవ సంగం ప్రెసిడెంట్ దేవేందర్, వైస్ ప్రెసిడెంట్ దానవేని పరశురాములు, పాల్గొన్నారు.

# బ్లూ బెల్స్ హైస్కూల్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**కరీంనగర్ టౌన్ ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)**

హనుమాన్‌నగర్‌లోని బ్లూ బెల్స్ హైస్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమానుబంధం, ఆప్యాయత, పరస్పర రక్షణ భావాలను చాటుకున్నారు.

ఈ సందర్భంగా విద్యార్థినులు తమ సోదరులకు సంప్రదాయబద్ధంగా రాఖీలు కట్టి, స్వీట్లు పంచుకుని రక్షాబంధన్ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. రాఖీ కట్టే కార్యక్రమం ద్వారా సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, నమ్మకం, బాధ్యత, పరస్పర రక్షణ వంటి విలువలను విద్యార్థులకు తెలియజేశారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందల మల్లారెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, రక్షాబంధన్ కేవలం రాఖీ కట్టుకునే పండుగ మాత్రమే కాకుండా, కుటుంబ బంధాలను బలోపేతం చేసే గొప్ప భారతీయ సంప్రదాయానికి ప్రతీక అని తెలిపారు. విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటి విలువలను జీవితంలో ఆచరించాలని సూచించారు.

విద్యార్థుల ఉత్సాహభరితమైన పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమంలో మందల మల్లారెడ్డి, ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.వ





# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రక్షబంధన్ వేడుకలు

**- బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్.**

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాల. గంగారం. శ్రీరాంపూర్ ప్రైమరీ పాఠశాల .వేద వ్యాస పాఠశాల .మల్యాల మోడల్ స్కూల్లో. బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో .గురువారం రోజున రక్షబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు నువ్వు నాకు రక్ష. నేను నీకు రక్ష. మనం దేశానికి ధర్మానికి రక్షా. అని ప్రతిజ్ఞ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి.గరిడే కిషన్. కార్యదర్శి కొత్తగట్టు నాగరాజు. శక్తి కేంద్రం ఇన్చార్జి. కారు పాకల శంకర్. బీజేవైఎం మండల అధ్యక్షుడు . పూరేళ్ల దిలీప్. పోలింగ్ బూత్ అధ్యక్షులు. ఎనగందుల సంతోష్. ఉపాధ్యాయ బృందం. విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# మోతే మహేందర్‌ను పరామర్శించిన - యాదగిరి సునీల్ రావు

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 27(ప్రజాజ్యోతి)**

కరీంనగర్ భగత్‌నగర్‌కు చెందిన బీజేపీ నాయకుడు, సన్నిహితుడు మోతే మహేందర్ గురువారం రాత్రి అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై నగరంలోని అపోలో ఆసుపత్రిలో చేరారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి మహేందర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులతో మాట్లాడిన సునీల్ రావు.. మహేందర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులను కోరారు. అనంతరం మహేందర్ కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పి, తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం కూడా అందించారు. మహేందర్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని సునీల్ రావు ఆకాంక్షించారు.

# పేకాటరాయుళ్ల పట్టివేత

## - నలుగురు వ్యక్తుల పై కేసు నమోదు, 77 వేల రూపాయలు సీజ్

## వేములవాడ రూరల్ ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి

**వేములవాడ,ఆగస్ట్,27:ప్రజాజ్యోతి.**

వేములవాడ రూరల్ మండలం పాత అనుపురం గ్రామ పరిధిలో నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు వేములవాడ రూరల్ ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి అక్కడికి వెళ్లి నలుగురు వ్యక్తులు పేకాట ఆడుచుండగా వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.వివరాలు.. నలుగురు వ్యక్తులు అయిన సయ్యద్ రహీం, శివరాత్రి సతీష్, షేక్ ఖలీం మరియు షేక్ లాల్ లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 52 పేక ముక్కలు,నగదు 77 వేల రూపాయలు , నాలుగు మొబైల్ ఫోన్స్ మరియు మూడు మోటార్ సైకిల్ లను సీజ్ చేయడం జరిగింది . ఈ సందర్బంగా ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని, ఎవరైనా గంజాయి, పేకాట వంటి వాటి గురించి సమాచారం ఇస్తే వారి పేర్లు గొప్యం గా ఉంచటం జరుగుతుంది అని, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన లో ప్రజలు పోలీస్ వారికి సహకరించాలి అని కోరారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల అందజేత

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. లక్ష్మీపురం. గంగారం .శ్రీరాంపూర్. పెద్దంపేట్. వెన్నంపల్లి. మడిపల్లి. మడిపల్లి కాలనీ. తదితర గ్రామాల్లో. స్మార్ట్ రేషన్ కార్డులను లబ్దారులకు బుధవారం రోజున అందజేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచులు. జి పి ఓ లు .గ్రామ సెక్రటరీలు. రేకుల జ్యోతి .మేకల లావణ్య జనార్దన్ రెడ్డి. పోల్ దాసరి స్వామి .జి పి ఓ లు. అనిల్ కుమార్. సానవేణి స్వామి. వెంకట్రావు. తీగల నాగరాజు .తడిగొప్పుల రాణి మోహన్. రాజయ్య. శ్రీకాంత్. ఎండి యాసిన్. తదితరులు పాల్గొన్నారు.



# రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి నర్సింగ్ రావు

**మెట్‌పల్లి, ఆగస్టు 27, ప్రజా జ్యోతి :**

పట్టణంలోని జువ్వాడి భవన్‌లో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళా సోదరీమణులు జువ్వాడి నర్సింగ్ రావుతో పాటు మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌కు ఆత్మీయంగా రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను జువ్వాడి భవన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ మహిళా సోదరీమణులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, సౌభాగ్యం, శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. మహిళల భద్రత, సంక్షేమం, గౌరవం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మారం లో గ్రామ సభ విజయవంతం

**కోట్ల రూరల్, ఆగస్టు 27(ప్రజా జ్యోతి)**

ఈరోజు ధర్మారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మార్వో హాజరయ్యారు. ఈ సందర్భంగా ా×= గురించి గ్రామ ప్రజలకు సర్పంచ్ దోడ రంజిత్ రెడ్డి వివరించారు. ా×= ఫామ్‌కు సంబంధించిన అంశాలు, ప్రజలు తమ వివరాలను సరిచూసుకోవాలని ఓటు ప్రతి ఒక్కరి హక్కని తెలియజేశారు. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్పందించి, తమకు సంబంధించిన వివరాలను సక్రమంగా అందించాలని సూచించారు. ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని సర్పంచ్ రంజిత్ రెడ్డి తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మార్వో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కోరుట్ల మండల రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# సోదర,సోదరీమణుల అనుబంధానికి ప్రతీక రాఖీ

## - కరీంనగర్ రూరల్

## సీఐ నిరంజన్ రెడ్డి

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 27,(ప్రజాజ్యోతి):**

రాఖీ పండుగ సోదర,సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి అన్నారు,రాఖీ పండుగను పురస్కరించుకుని ముందస్తుగా కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో రాఖీ సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బంది స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి, స్వీట్లు పంచుతూ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మణ్ రెడ్డి,పోలీస్ సిబ్బంది ,మహిళా సిబ్బంది శైలజ, పద్మజ,రేనా, సుప్రియ, కీర్తన తదితరులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డికి ఘన సన్మానం

**మెట్‌పల్లి, ఆగస్టు 27, ప్రజా జ్యోతి:**

వెల్ కేర్ ఇండియా సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన నేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్స్2026 కార్యక్రమంలో రూరల్ హెల్త్ కేర్ ఎక్సలెన్స్ అవార్డు2026 అందుకున్న మెట్‌పల్లి శ్రీ అన్నమయ్య ఆసుపత్రి ఎం.ఎస్. జనరల్ సర్జన్ డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డిని పట్టణ ప్రముఖులు ఘనంగా సన్మానించారు.గత 23 సంవత్సరాలుగా మెట్‌పల్లి ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డి ప్రతి శనివారం ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతో శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ విశేష సేవలందిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి జాతీయ స్థాయి అవార్డు లభించడం పట్ల మెట్‌పల్లితో పాటు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కమ్మర్‌పల్లి మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ, వ్యాపార, మార్కెటింగ్ రంగాలకు చెందిన ప్రముఖులు, బీసీ, ఎస్సీ కుల సంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిస్వార్థంగా వైద్య సేవలు అందిస్తూ, పేదలకు అండగా నిలుస్తున్న ఆయన సేవలను పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఓజ్జల బుచ్చిరెడ్డి, బోతుకూరి రాజారెడ్డి, శ్రీధర్, గోనెల రాజారెడ్డి, గోరుమంతుల సురేందర్, కురుమ దేవయ్య, పవన్, రాజు, గణేష్, శేఖర్‌తో పాటు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల నడ్డివిరిచే స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి

- తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో కోరుట్లలో భారీ నిరసన
- పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు విద్యుత్ భారం మోపొద్దు డాక్టర్ రఘు
- నిర్ణయం ఉపసంహరించుకునే వరకు ప్రజల పక్షాన ఉద్యమం కొనసాగిస్తాం అజార్ భాయ్





**కోరుట్ల, ఆగస్టు 27 ప్రజాజ్యోతి**

ప్రజలపై అదనపు విద్యుత్ భారాన్ని మోపే స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు.

**- స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై కొత్త భారం వద్దు**





ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ రఘు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం మోపడం సరికాదన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి సమయంలో విద్యుత్ రంగంలో కొత్త భారాలు మోపడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలపై మరింత ఆర్థిక ఒత్తిడి పడుతుందని అన్నారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని, ప్రజలకు మేలు చేసే విధానాలను అమలు చేయాల్సిన ప్రభుత్వాలు సామాన్యులపై అదనపు భారం పడే నిర్ణయాలు తీసుకోవడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



**- పేద, మధ్యతరగతి ప్రజలపై భారం మోపొద్దు**

సీనియర్ నాయకుడు అజార్ భాయ్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలపై భారం పడే విధానాలను ప్రభుత్వం అమలు చేయడం మానుకోవాలని అన్నారు. ప్రజల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పటికే విద్యుత్ బిల్లులు, నిత్యావసరాల ధరలు, ఇతర ఖర్చులతో సామాన్య కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, ఈ పరిస్థితుల్లో స్మార్ట్ మీటర్ల పేరుతో మరో భారం మోపడం ప్రజలకు ఆందోళన కలిగించే అంశమని అన్నారు.స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ప్రజల పక్షాన ఉద్యమాన్ని కొనసాగిస్తామని అజార్ భాయ్ స్పష్టం చేశారు.

**- ప్రభుత్వ నిర్ణయంపై నాయకుల ఆగ్రహం**

నిరసన సందర్భంగా నాయకులు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యుత్ రంగంలో తీసుకునే నిర్ణయాలు సామాన్య వినియోగదారుల ప్రయోజనాలకు అనుగుణంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా స్మార్ట్ మీటర్ల అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా నిరసన చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు సుఖేందర్ గౌడ్, లింగంపల్లి సంజీవ్, సాయి రెడ్డి, శివారెడ్డి, రాజన్న, నాగరాజు, సోమిడి ప్రశాంత్, కోరుట్ల రాజు, మందుల విజయ్, ఆరిఫ్, మతిన్, ఇర్ఫాన్ ముస్తఫా, ఖాలీద్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మెట్‌పల్లి గ్రామ సభలో పాల్గొన్న జువ్వాడి నర్సింగ్ రావు



**కోరుట్ల రూరల్, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)**

కోరుట్ల మండలంలోని చిన్న మెట్‌పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాలో నమోదైన వివరాలను ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో, ఎమ్మార్వో, గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా అక్రమ మద్యం పట్టివేత

## - రూ.6.38 లక్షల విలువైన 70 బాక్సుల

## ఐబీ మద్యం స్వాధీనం.. ముగ్గురు అరెస్ట్

**మెట్‌పల్లి, ఆగస్టు 27, ప్రజా జ్యోతి :**

కేంద్ర పాలిత ప్రాంతమైన దాద్రా నగర్ హవేలీ నుంచి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న భారీ మద్యం డంప్‌ను మెట్‌పల్లి ఎక్సైజ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. రూ. 6.38 లక్షల విలువైన 70 బాక్సుల ఇంపీరియల్ బ్లూ (ఐబీ) మద్యాన్ని స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. మద్యం రవాణాకు ఉపయోగించిన వ్యాన్‌తో పాటు నిందితుల మొబైల్ ఫోన్లను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.



**గత కేసు దర్యాప్తుతో వెలుగులోకి..**

ఈ నెల 14న కథలాపూర్ మండలం గంభీర్‌పూర్‌లో 13 బాక్సుల అక్రమ మద్యం పట్టుబడిన ఘటనలో ఇద్దరిని అరెస్ట్ చేసిన ఎక్సైజ్ అధికారులు కేసు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో లభించిన సమాచారం, సాంకేతిక ఆధారాల ఆధారంగా అక్రమ మద్యం రవాణా ముఠాపై నిఘా పెంచారు. ఈ క్రమంలో మహారాష్ట్రలోని భివాండీకి చెందిన ప్రధాన నిందితుడు ప్రవీణ్ సిరిగిరి దాద్రా నగర్ హవేలీలో సుమారు రూ. 2.85 లక్షలకు 70 బాక్సుల మద్యం కొనుగోలు చేసినట్లు గుర్తించారు.




**ప్రత్యేక అరలతో అక్రమ రవాణా**

మద్యాన్ని గంభీర్‌పూర్‌కు తరలించేందుకు డ్రైవర్ ప్రదీప్ జైస్వాల్, అతడి స్నేహితుడు అజయ్ భగవాన్‌తో రూ.65 వేల ఒప్పందం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. పోలీసులకు అనుమానం రాకుండా వ్యాన్‌లో ప్రత్యేక ర్యాక్‌లు, రహస్య అరలు ఏర్పాటు చేసి వాటిలో మద్యాన్ని దాచిపెట్టి తరలించినట్లు వెల్లడించారు. సాంకేతిక ఆధారాలతో పక్కా సమాచారాన్ని సేకరించిన ఎక్సైజ్ అధికారులు నిందితులను అదుపులోకి తీసుకుని భారీగా మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం రవాణాపై కట్టుదిట్టమైన నిఘా



కొనసాగుతుందని అధికారులు తెలిపారు. భారీ మొత్తంలో అక్రమ మద్యాన్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన మెట్‌పల్లి ఎక్సైజ్ అధికారులు, సిబ్బందిని పలువురు అభినందించారు.

# కొడిమ్యాలలో కోతుల బెడదకు చెక్

**కొడిమ్యాల, ఆగస్ట్ 27,(ప్రజాజ్యోతి):**



కొడిమ్యాల మేజర్ పంచాయతీలో ఏళ్ల తరబడి ప్రజలను వేధిస్తున్న కోతుల బెడదకు పరిష్కారం చూపేందుకు గ్రామ పంచాయతీ చర్యలు చేపట్టింది. సర్పంచ్ గడ్డం జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిపుణుల బృందంతో బోన్లు ఏర్పాటు చేసి కోతులను పట్టుకునే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోతుల సంచారం అధికంగా ఉండే ప్రాంతాలను గుర్తించి అక్కడ బోన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు, వృద్ధులకు ఇబ్బందులు కలగకుండా పట్టుకున్న కోతులను సురక్షితంగా అటవీ ప్రాంతాల్లో వదిలేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కోతులకు ఆహారం వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కోతులను రెచ్చగొట్టకుండా జాగ్రత్తగా ఉండాలని సర్పంచ్ సూచించారు.

# పంటల వైవిధ్యంతో సుస్థిర సాగు :ఏఓ జ్యోతి

**కొడిమ్యాల, ఆగస్టు 27, (ప్రజాజ్యోతి):**

వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు పంటల వైవిధ్యాన్ని పాటించాలని మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి సూచించారు. గురువారం మండలంలోని తిర్మలాపూర్ గ్రామ రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వాతావరణ పరిస్థితులను బట్టి వరి, పత్తి, కంది, పెసర, మొక్కజొన్న, నువ్వులు, కూరగాయల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని, తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన సన్న రకాల సాగు రైతులు బోనస్ పొందేందుకు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య, ఏఈఓ శ్రీలత, ఉపసర్పంచ్ ప్రశాంత్, ప్యాక్స్ వైస్‌చైర్మన్ సురేష్‌రావు, మాజీ ఎంపీటీసీ మల్లేష్, రైతులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ ధాన్యం కేసులో నలుగురి అరెస్ట్

## - నిందితులను రిమాండ్‌కు తరలింపు

## - పరారీలో మరో నలుగురు

**కొడిమ్యాల,ఆగస్ట్ 27,(ప్రజాజ్యోతి):**

సీఎంఆర్ ధాన్యం దుర్వినియోగానికి సంబంధించి కొడిమ్యాల పోలీసులు నలుగురు నిందితులను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మల్యాల సిఐ రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కొడిమ్యాల మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలోని అమృత ఆగ్రో ఇండస్ట్రీస్, హరిహర ఆగ్రో ఇండస్ట్రీస్‌లో సీఎంఆర్ ధాన్యం దుర్వినియోగంపై కరీంనగర్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, జగిత్యాల సివిల్ సప్లయ్ అధికారులు నిర్వహించిన తనిఖీల ఆధారంగా బుధవారం ఎనిమిది మంది రైస్‌మిల్ యజమానులపై కేసు నమోదు కాగా, ఈ కేసులో నిందితులైన ముక్క గంగాధర్, ముక్క గోదావరి, సామ వజ్రమ్మ, సామ మారుతిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించడం జరిగిందని, ముక్క శ్రీనాథ్, ముక్క రవింద్, ముక్క సుజాత, ముక్క లక్ష్మీ అను నలుగురు పరారీలో ఉన్నట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల ఎస్సై నరేష్ కుమార్ పాల్గొన్నారు.





# సహకార సంఘాల బలోపేతమే లక్ష్యం: - ఆది శ్రీనివాస్

**కథలాపూర్, ఆగస్టు27(ప్రజాజ్యోతి):**

కథలాపూర్ మండలం ఇప్పపల్లిలో పీఏసీఎస్ భూషణ్‌రావుపేట ఆధ్వర్యంలో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదామును రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ లోక బాపురెడ్డి కలిసి ప్రారంభించారు. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోందని తెలిపారు. కాళికోట సూరమ్మ ప్రాజెక్టు పూర్తయితే 45 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. వేములవాడ ఆలయ అభివృద్ధికి రూ.250 కోట్లు, రహదారులు, 220 కేవీ సబ్‌స్టేషన్ పనులకు నిధులు మంజూరు చేశామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో పిసిసి తోట్ల అంజయ్య, మార్కెట్ చైర్మెన్ నారాయణ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాయితీ నాగరాజు, సర్పంచ్ సంభ నవీన్, ఉపసర్పంచ్ సుజాత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూముల సేకరణకు గ్రామసభలు

**కొడిమ్యాల, ఆగస్టు 27,(ప్రజాజ్యోతి):**

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి అవసరమైన భూముల సేకరణపై అధికారులు దృష్టి సారించారు. ఇందులో భాగంగా గురువారం కొడిమ్యాల, నాచుపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కొడిమ్యాల పరిధిలో 7.34 గుంటలు, నాచుపల్లి పరిధిలో 11.07 గుంటల భూమి సేకరణకు సంబంధించిన అంశాలను రైతులకు వివరించారు. భూసేకరణ ప్రక్రియ, రైతులకు సంబంధించిన అంశాలపై అధికారులు చర్చించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ గౌడ్, తహసీల్దార్ నరేష్, ఇరిగేషన్ ఏఈ రాజేష్, ఆయా గ్రామాల సర్పంచులు, పాల్గొన్నారు.



# ప్రాణాలు పోతున్నా.. ఆక్రమణలు వీడరా?

**ఎండపల్లి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):**

మండలంలోని రాజారాంపల్లి,జగిత్యాల చౌరస్తా ఆక్రమణలతో ప్రమాదాలకు నిలయంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు మండిపడుతున్నారు.రహదారి ఇరువైపులా షెడ్లు, పండ్ల బండ్లతో రోడ్డు కుదించుకుపోయి వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా మారాయి.ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు గాయపడినా అధికారుల్లో చలనం లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.ముఖ్యంగా మూలమలుపు వద్ద నిర్మాణాలు ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.పెద్ద వాహనాలు మలుపు దాటే సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలకు దారి లేక ప్రమాదాల ముప్పు పెరుగుతోంది.రహదారి విస్తరణ కోసం గతంలో ప్రభుత్వం ఒకరిద్దరికి రూ.80 వేల వరకు పరిహారం చెల్లించినట్లు గ్రామస్థులు తెలిపారు.పరిహారం తీసుకున్న స్థలాన్ని ఆర్అండ్‌బీకి వదిలినా, ఆ స్థలాన్ని విస్తరణకు వినియోగించకుండా పక్కన డ్రైనేజీ నిర్మిస్తున్నారని ఆరోపించారు.ప్రజాధనం ఖర్చు చేస్తున్నా రహదారి సమస్య పరిష్కారం కాకపోవడం అధికారుల తీరుపై అనుమానాలకు తావిస్తోందన్నారు.ప్రస్తుతం మూలమలుపు నుండి జగిత్యాల మార్గం వైపు సైడ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నా కొంతమేర ప్రమాదకర నిర్మాణాలను,తొలగించకపోవడంపై అనుమానాలకు తావిస్తున్నాయి మరో ప్రాణం పోయిన తర్వాతే అధికారులు మేల్కొంటారా అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుతక్షణమే ఆక్రమణలు, నిర్మాణాలు తొలగించి రహదారిని విస్తరించాలని ఈ మేరకు రాజారాంపల్లి మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం ఆధ్వర్యంలో గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శి ద్వారా ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.

